‘స్వాతంత్ర్య’ వేడుకలకు సర్వం సిద్ధం

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి శ్రీధర్‌బాబు
- ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ

కరీంనగర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్వాతంత్ర్య దినోత్సవానికి జిల్లా అధికారయంత్రాంగం సర్వంసిద్ధం చేసింది. గురువారం జిల్లాకేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరుకానున్నారు. ఉదయం 9.02 గంటలకు మంత్రి శ్రీధర్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. 9.10 గంటలకు అయన పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. 9.25 గంటలకు జిల్లా ప్రజల నుద్దేశించి మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగిస్తారు. 9.30 గంటలకు స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం చేస్తారు. 9.30 నుంచి 10.45 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 10.45 నుంచి 11.15 వరకు జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు, మెమోంటోలను మంత్రి శ్రీదర్‌బాబు అందజేస్తారు. 11.15 నుంచి 11.30 గంటల వరకు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి శ్రీదర్‌బాబు, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలిస్తారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. షామియానాలు, వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం గ్యాలరీలు ఏర్పాటు చేశారు.



ఏర్పాట్లపై మాట్లాడుతున్న కలెక్టర్



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ముస్తాబైన వేదిక

సౌభాగ్యలక్ష్మి.. రావమ్మా

- రేపు శ్రావణ శుక్రవారం



కరీంనగర్ కల్చరల్ ఆగస్టు 14: శ్రావణ (వరలక్ష్మి) శుక్రవార పర్వదినాన్ని ఈ శుక్రవారం మహిళలు నిర్వహించుకోనున్నారు. స్త్రీలకు, యువతులకు ఆధ్యాత్మిక రోజుల్లో ఈ రోజు ఒకటి. వాయినాలు, వరలక్ష్మీవ్రతాలు, కుంకుమ పూజలకు పెట్టింది పేరైనా ఈ శుక్రవారం లక్ష్మీదేవిని కొలిస్తే శుభాలు, సౌభాగ్యం సిద్ధిస్తాయని మహిళల విశ్వాసం. చైతన్యపురి మహాశక్తి ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం అమ్మవార్లకు అభిషేకం, సాయంత్రం కుంకుమార్చనలు, హారతి నిర్వహించనున్నారు. నగరంలోని పలు ఆలయాల్లో ఆయా ఆలయాల నిర్వాహకుల ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాలు, పూజలు జరగనున్నాయి.

డెంగ్యూ, ఎనీమియాపై అప్రమత్తంగా ఉండాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 14: డెంగ్యూ, ఎనీ మియాపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలాసత్పతి అన్నారు. బుధ వారం ఆమె జిల్లా ఆసుపత్రిని సందర్శిం చారు. ఈ సందర్భంగా రోగులతో మా ట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో డెంగ్యూ, ఎనీమియా వంటి వ్యా.ధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికా రులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. డెంగ్యూ జ్వరాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరమైన రక్తాన్ని బ్లడ్ బ్యాంకులో అందుబాటులో ఉంచాల న్నా రు. చిన్నపిల్లలను ఆసుపత్రికి తీసుకు రావడం, ఆసుపత్రి వరండాలో పడుకో పెట్టడం చేయకూడదని, వారుకూడా ఆనారోగ్యంబారిన పడే అవకాశం ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధుల గురించి ఆసుపత్రిలో టీవీలు, నోటీసు బోర్డు ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి అంతస్తులోని వార్డుల్లో మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో డెంగ్యూను నిర్ధారించినట్లైతే, ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా పరీక్షలు నిర్వహించి నిర్ధారించుకోవాలని సూచించారు. మొక్కలను పాలిథిన్ కవర్‌లో కాకుండా జూట్ బ్యాగుల్లో నాటాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన పాల్గొన్నారు.



జిల్లా ఆసుపత్రిలో మహిళతో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

● ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించాలి

మానకొండూర్: ప్రభుత్వ వైద్యంపై గ్రామీణ ప్రజలకు నమ్మకం కల్గించాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి వైద్య సిబ్బందికి సూచించారు. మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం వారు సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, ఆపరేషన్ థియేటర్‌లోని పరికరాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మానకొండూర్ అభివృద్ధికి వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీధర్, వైద్యాధికారి సుజాత, ఎంపీడీవో వరలక్ష్మి పాల్గొన్నారు.

● పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలి

తిమ్మాపూర్: విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం స్థానిక మహత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశా లను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని డైనింగ్ హాల్‌ను పరిశీలించి పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, డీఆర్డీవో శ్రీధర్, తహసీల్దార్ విజయ్, ఎంపీడీవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరచాలి



మాట్లాడుతున్న పోలీస్‌కమిషనర్ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 22: ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్ వ్యవస్థను మెరుగపరచాలని, కరీంనగర్‌లో సీసీకెమెరాల సంఖ్యను పెంచాలని సీపీ అభిషేక్ మొహంతి అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత, సీసీకెమెరాల ఏర్పాటు, వాటి పనితీరుపై పలు ప్రభుత్వశాఖల అధికారులతో కమిషనరేట్ కేంద్రంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నగరంలో అవసరమైన చోట మాత్రమే యూటర్న్‌లను ఏర్పాటు చేసి వాటి వద్ద సోలార్‌లైట్‌లను ఏర్పాటు చేయలన్నారు. రోడ్డు ప్రమాదల నివారణకు బైపాస్‌రోడ్డు మొత్తం లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు సహకరించాలని సీపీ కోరారు. సమావేశంలో అడిషనల్ డీసీసీ లక్ష్మీనారాయణ, జిలా ఫైర్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ లక్ష్మణ్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భూపతి రెడ్డి, విజయభాస్కర్, స్మార్ట్‌సిటీ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్, ఎంపీఏ బి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాలుగు కిలోల గంజాయి పట్టివేత

సుల్తానాబాద్, ఆగస్టు 14: ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి నాలుగు కిలోల గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. సుల్తానాబాద్ చెరువు వద్ద రాజీవ్ రహదారిపై బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఓ వ్యక్తి ద్విచక్రవాహ నంపై ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా నాలుగు గంజాయి ప్యాకెట్లు అభ్యమయ్యాయి. వాటిని కంటా వేయగా నాలుగు కిలోలుగా తేలింది. ఈ మేరకు అతడిని విచారించగా తన పేరు బద్దిపడిగె సంజీవ రెడ్డి అని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మం డలంలోని ఎర్కలగూడెం (లింగాపూర్) గ్రామమని ఒప్పుకున్నాడు. ఈ గంజాయిని తన బావ ఒడిశాలో ఉంటున్న రాజారాం ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 13న హుజూరాబాద్‌లో తనకు అందజేశారని చెప్పాడు. బావ ఆదేశం మేరకు ఆ గంజాయిని గోదావరిఖనిలో అప్పగించేందుకు బుధవారం స్వగ్రామం నుంచి బయలు దేరానని తెలిపాడు. సంజీవరెడ్డిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి గంజాయితో సహా బైక్‌ను కూడా సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.

జమ్మికుంటలో నిత్య జనగణమన

● ఏడేళ్లుగా కొనసాగుతున్న జాతీయ గీతాలాపన

● ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రజలు



జమ్మికుంటలో జాతీయగీతం ఆలపిస్తున్న ప్రజలు (ఫైల్)

జమ్మికుంట రూరల్, ఆగస్టు 14: జమ్మికుంటలో నిత్య జనగణమన జాతీయగీతం ప్రారంభమై ఏడేళ్లు కావస్తోంది. ప్రతి రోజు జాతీయగీతం ఆలాపన పూర్తి అయిన తర్వాతే ప్రజలు తమ తమ పనుల్లో నిమగ్నం అవుతున్నారు. నిత్య జాతీయగీతం ఆలాపన కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాలు సైతం స్ఫూర్తిగా తీసుకొని ఆయా ప్రాంతాల్లో ప్రారంభించారు. జమ్మికుంట పట్టణంలో 2017 ఆగస్టు 15న నిత్య జనగణమన కార్యక్రమాన్ని అప్పటి సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. గాంధీ చౌరస్తా, మోత్కుల గూడెం చౌరస్తా, సంపత్ పాన్‌షాప్, పాత సిటికేబుల్ వీధి, కొత్తపల్లి, ఆర్టీసీ బస్టాండ్, మడిపల్లి క్రాస్‌రోడ్, ఐబీపీ పెట్రోల్ బంక్, మురళీ థియేటర్, కూరగాయల మార్కెట్, మున్సిపల్ కార్యాల యం, ప్రభుత్వ డిగ్రీ కళాశా ల మైదానం, గణేశ్‌నగర్, రైల్వే స్టేషన్, పంచముఖ హనుమాన్ ఆలయం సమీ పంలో మొత్తం 17ప్రధాన కూడళ్లలో మైకులు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం 7.30గంటలకు దేశభక్తి గీతాలు ప్రారంభించి, సరిగ్గా 8 గంటలకు జాతీయగీతం ప్రారంభి స్తారు. దీంతో ఎక్కడి వారు అక్కడే నిలబడి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకుంటారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది ఇక్కడకు వచ్చి జాతీయగీతం ఆలా పన కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించి ఆకర్షితులయ్యారు. హరియాణా రాష్ట్రంలో ఫరిదా బాద్ జిల్లా మణక్‌పూర్ గ్రామం, పంజాబ్, జమ్మికుంట మండలం నాగంపేట, ధర్మారం, కోరుట్ల, మెట్ పల్లి, గోదావరిఖని, లక్సెట్ పేట, జగిత్యాల జిల్లా మెడిపల్లి, ప్రాంతాల్లో జమ్మికుంటను ఆదర్శంగా తీసుకొని నిత్య జనగణ మన జాతీయ గీతాన్ని ఆలపించడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

21 నుంచి ఎల్‌ఎల్‌బీ పరీక్షలు

గణేశ్‌నగర్, ఆగస్టు 14 : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 21 నుంచి 27వ తేదీ వరకు జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. పరీక్షల షెడ్యూల్‌ను బుధవారం ఆయన విడుదల చేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు జరగనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు.

ఢిల్లీ వేడుకలకు పెద్దపల్లి జిల్లా విద్యార్థులు..



మహ్మద్ అల్ రిషన్



అభిగ్న

ఓదెల, పెద్దపల్లి రూరల్ , ఆగస్టు 14 : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లా విద్యార్థులకు ఆహ్వానం అందింది. ఓదెల మండలంలోని ఓదెల మోడల్ హైస్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థి పి.అభిగ్న, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు కె.సుజాత వేడుక లకు హాజరుకానున్నారు. అలాగే పెద్దపల్లి మండలం అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి మహ్మద్ అల్ రిషన్‌కు వేడుకల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందించి. విద్యార్థులకు ఆహ్వానం రావడంపై ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

అపహరించి.. అమ్ముకోవాలనుకున్నాడు..

బాలుడి కిడ్నాప్ డీల్ రూ. 1.30 లక్షలు

● మధ్యవర్తితో కుదిరిన బేరం

● నిందితుడికి గతంలో నేర చరిత్ర

● 18 గంటల్లో కిడ్నాప్‌ను ఛేదించిన పోలీస్‌లు



మెట్‌పల్లిలో నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎస్పీ అశోక్ కుమార్

మెట్‌పల్లి, ఆగస్టు 14(ఇబ్రహీంపట్నం): చిన్నచిన్న దొంగతనాలు చేసుకుంటూ జల్సాలకు అలవాటుపడిన దొంగ ఒక్కసారిగా ఎదగాలనుకున్నాడో ఏమో గాని ఎకంగా బాలుడిని అమ్ముకోవడానికి 1.30 లక్షలకు బేరం కుదుర్చుకొని రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసి పోలీస్‌లకు దొరికి కటకటాల పాలయ్యాడు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడ లో మంగళవారం బాలుడు కిడ్నాప్ అయ్యాడు. పోలీసులు 18 గంటల్లో కిడ్నాప్ కేసును ఛేదించారు. బాలుడి కిడ్నాప్‌కు సంబంధించిన వివరాలను ఎస్పీ అశోక్‌కుమార్ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం వెల్లడించారు. పట్టణంలోని దుబ్బ వాడలో ఈ నెల 13న తన అక్కతో కలిసి కిరాణ కొట్టుకు వెళ్లిన శివ అనే రెండేళ్ల బాలుడి ని గుర్తు తెలయని వ్యక్తి కిడ్నాప్ చేయగా బాలుడి తల్లి దండ్రుల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీంతో ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆరు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ అధారంగా రాత్రి నుంచి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవా రం మధ్యాహ్నం వెంకట్రావ్‌పేట శివారులో జాతీయ రహదారిపై బైక్‌పై బాలుడిని నిందితుడు తీసుకెళ్తున్నట్టు గమనించి వెంబడించి పట్టుకు న్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బాలుడి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బాలుడిని సురక్షితంగా పట్టుకుని పోలీస్‌లు తల్లిదం డ్రులకు అప్పగించడంతో పోలీస్‌లకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతాలు తెలిపా రు. జల్సాలకు అలవాటు పడిన ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేటకు చెందిన ఇస్లావత్ నాగేష్ అనే యువకుడు కిడ్నాప్ చేశాడని ఎస్పీ తెలిపారు. నాగేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. బాలుడి కిడ్నాప్ కేసును 18 గంటల్లోనే ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

● **పక్కా ప్లాన్‌తో కిడ్నాప్...:** డబ్బు ఎలాగైన సంపాదించాలనే ఆశతో నాగేష్ పక్క ప్లాన్‌గా బాలుడ్ని కిడ్నాప్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాగేష్ మొదటి నుంచి నేర చరిత్ర కలిగినవాడేనని గతంలో పసుపు దొంగతనం, బైక్‌లు, గొర్లతో పాటు పలు దొంగతనాలకు పాల్పడి నట్లు తెలుస్తోంది. నాగేష్ వ్యవహార శైలిపై విసుగు చెందిన అతడి భార్య గొడవ పెట్టుకుని కూతురుతో కలిసి నాగేష్‌కు దూరంగా ఉంటోంది. కాగ మంగళవారం సాయంత్రం కిడ్నాప్ చేసిన బాలుడిని పట్టణ శివారులోని అర్బన్ కాలనీ, అమ్మక్కపేట గ్రామానికి సమీపంలో ఉన్న కాలనీలో దాచి పెట్టిన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో తాను పసుపు దొంగతనం చేసి ఉంచిన ఇంటిలోనే బాలుడిని దాచినట్లు సమాచారం. బాలుడిని అమ్మేం దుకు అదే కాలనీకి చెందిన ఓ మహిళ మధ్యవర్తిత్వం వహించి 1.30 లక్షలకు డీల్ కుదిర్చినట్లు తెలుస్తోంది. పక్కా సమాచారంతో పోలీస్‌లు అక్కడికి వెళ్లగా సమాచారం తెలుసుకున్న నాగేష్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీనితో వెంబడించి బాలుడిని పట్టుకున్నట్లు సమాచారం. గతంలోనే నాగేష్‌పై రెండు పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు ఉన్నట్లు తెలిసింది. నిందితుడు బాలుడిని అమ్మేందుకు కోరుట్లకు చెందిన వారితో డీల్ కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.

నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు

● మూడు కేసుల్లో తీర్పులు

● ఒకరికి జీవిత ఖైదు, మరొకరికి ఏడేళ్ల జైలు

● మరో రెండు కేసుల్లో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

● సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల క్రైం, ఆగస్టు 14: నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు కేసుల్లో తీర్పులు వెల్లడయ్యాయని, ఈ కేసుల్లో నిందితులైన కొడుకుకు జీవిత ఖైదు, తండ్రికి ఏడేళ్ల జైలు శిక్ష, మరో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష విధించార న్నారు. వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామానికి చెందిన బారాజు మల్లారెడ్డికి జీవిత ఖైదు, రూ. 5వేల జరిమానా, మరో నిందితు డైన బారాజు నర్సింహారెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ 3 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ప్రేమలత తీర్పు ఇచ్చారన్నా రు. వట్టెంల గ్రామానికి చెందిన బారాజు మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, ఎమి రెడ్డి రాంరెడ్డి, కనకరెడ్డి, లచ్చిరెడ్డిల మధ్య చాలాకాలంగా భూ తగాదాలు ఉన్నాయన్నారు. మే 25, 2015న దాడుల్లో ఎమిరెడ్డి రాంరెడ్డికి తీవ్రగాయా లై చికిత్సకోసం తరలిస్తుండగా మృతిచెందాడన్నారు. దాడి చేసి రాంరెడ్డి మృతికి కారకులైన తండ్రి కొడుకులైన బారాజు మల్లారెడ్డి, నర్సింహా రెడ్డి లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. ఈ కేసులో అప్పటి సీఐ శ్రీనివాస్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా పిపి నర్సింగరావు కేసు వాదించగా 17మంది సాక్షుల ను కోర్టు కానిస్టేబుళ్లు నరేందర్, రమేశ్‌లు కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వ పరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత నేరం రుజువు కావడంతో నిందితులకు జైలు శిక్ష విధించారన్నారు.

● ఓ హత్యాయత్నం కేసులో కోనరావుపేట మండ లంలోని ధర్మారం గ్రామానికి చెందిన గంగుల రమేశ్ అనే నిందితునికి ఏడాది జైలు శిక్ష, రూ. 1100 జరిమానా విధి స్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించారన్నారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు పనిలో భాగంగా టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసే రమేశ్‌ను విధుల నుంచి తొలగించారని, ఇది మనసులో పెట్టుకొని రమేశ్ ప్రాజెక్టు మేనేజర్ చేకూరి కృష్ణంరాజుపై హత్యాయత్నం చేశాడన్నారు. ఈ కేసులో అప్పటి సీఐ పర్శరాములు నిందితుడు రమేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారన్నారు. ఈ కేసులో పిపి వేముల లక్ష్మీ ప్రసాద్ వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ లతీఫ్ 10మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి రాధి క జైస్వాల్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్ష, రూ. 1100 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని ఆయన తెలిపారు.

● సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటకు చెందిన కావలి లక్ష్మిపై తన భర్త కావలి రాజు కిరోసిన్ పోసి హత్యయత్నానికి పాల్పడ్డాడని, ఈ కేసులో భర్త రాజుకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 100 జరిమానా విధి స్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి రాధిక జైస్వాల్ తీర్పు ఇచ్చారన్నారు. సమాజంలో నేరం చేసిన వారెవరూ శిక్ష నుంచి తప్పించు కోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయవిచారణ, నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారన్నారు. మూడు కేసులలో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన పీపీలు వేముల లక్ష్మీ ప్రసాద్, నర్సింగరావులను, సీఎంఎస్ ఎస్ఐ రవీంద్ర నాయుడు, కోర్టు కానిస్టేబుళ్లు రమేశ్, మహేందర్, లతీఫ్, హెడ్‌కానిస్టేబుల్ శంకర్, నరేందర్‌లను ఎస్పీ అభినందించారు.

వ్యక్తి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మందాటి గౌరయ్య బుధవారం అదృశ్యమయ్యాడని కుటుంబీకులు, స్థానికులు తెలిపారు. గౌరయ్య తన భార్య ఇటీవల మృతి చెందడంతో ఒంటరిగా ఉంటున్నాడని పేర్కొన్నారు. కొడుకులకు వేరుగా వేరుగా నివసిస్తున్నారు. బుధవారం వేకువజామున తాను ఉంటున్న ఇంటికి తాళం వేసి గౌరయ్య బయటకు వెళ్లాడు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల వారు, బంధువుల వద్ద ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయనున్నామని కుటుంబ సభ్యులు వివరించారు.

14 మందిపై కేసు నమోదు

పాలకుర్తి, ఆగస్టు 14: మండలం పరిధిలోని జయ్యారం గ్రామశివారులోని అంకమెట్టుగుట్ట వద్ద డబ్బులు పెట్టుకొని చిత్తుబొత్తు ఆడుతున్న 14 మందిని బుధవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి తెలిపారు. 14 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 75,800 నగదును, 14 సెల్‌ఫోన్లు, 6 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

పెద్దపల్లి/ఇల్లంతకుంట, ఆగస్టు 14: పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరుకు ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. ప్రాజెక్టులోకి బుధవారం సాయంత్రం ఆరు గంటల వరకు 3,598 క్యూసెక్కుల నీరు వస్తున్నది. ప్రాజెక్టు నుంచి నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని మిడ్ మానేరులోకి తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.935 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లో 1.34 టీఎంసీల నీరు చేరింది. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో మధ్యమానేరు నుంచి 6,400 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తుండగా ఎగువన ఉన్న రంగనాయకసాగర్‌కు 3,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల

జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడుదలను బుధవారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 4,303 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 47.847 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా పాశం తిరుపతి నియామకం



నియామక పత్రాన్ని అందజేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ రూరల్, ఆగస్టు 14: సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన పాశం తిరుపతిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమేరకు నియామక పత్రాన్ని బుధవారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొరటాల శివరామకృష్ణయ్య, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

ముత్తారం, ఆగస్టు 14: మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధి రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి ప్రసన్న (17) చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో బాలిక మృతిచెందింది. ఈనెల 10న జ్వరంతో ప్రసన్న తండ్రి నారాయణ ఖమ్మంపల్లికి చెందిన ఓ ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించుకున్నారు. అయినా జ్వరం ఎక్కువ కావడంతో హైదరాబాద్‌కు తరలించగా బుధవారం ఉదయం మృతి చెందింది. కాగా, ఖమ్మంపల్లిలోని ఆర్ఎంపీ ఇచ్చిన అధిక డోస్ ఇంజక్షన్ వికటించడం వల్లనే తమ కూతురి పరిస్థితి విషమించిందని హైదరాబాద్‌లోని వైద్యులు పేర్కొన్నారని బాలిక తల్లిదండ్రులకు ఆరోపిస్తున్నారు. బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు తన ఇంటి ఎదుట ఆందోళన చేసే అవకాశం ఉందని భావించిన సదరు ఆర్ఎంపీ రామగుండం సీపీని ఆశ్రయించాడు. ఈ మేరకు సీపీ ఆదేశాలతో రామగిరి ఎస్సై బాలిక మృతదేహాన్ని తీసుకవస్తున్న అంబులెన్స్‌ను మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

దేవాదాయశాఖ అదనపు కమిషనర్ సుప్రియ



బాధ్యతలు స్వీకరిస్తున్న సుప్రియ

కరీంనగర్ కల్చరల్ ఆగస్టు 14: ఉత్తమ సేవల తోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ఉమ్మడి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్(ఏసీ)గా అదనపు బాధ్యతలు చేపట్టిన నాయిని సుప్రియ అన్నారు. బుధవారం ఆమె గత ఏసీ ఆకునూరి చంద్రశేఖర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్యలున్నా కార్యాలయంలో సంప్రదిస్తే పరిష్క రించేందుకు కృషి చేస్తానని అన్నారు. మెదక్ జిల్లా ఏసీ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగులు చక్కని సహకారం అందించారని అన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ పాము సత్యనారాయణ, పెద్దపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సుజాత, ఈఓలు కందుల సుధాకర్, సదయ్య, నాగుల అనిల్‌కుమార్, ఎండపెల్లి మారుతి, కొన్న కాంతారెడ్డి, వుడుతల వెంకన్న, నాగారపు శ్రీనివాస్, డివి మారుతిరావు, ముద్దసాని శంకరయ్య, ముద్దం విక్రమ్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి



ఇమామ్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గంభీరావుపేట, ఆగస్టు 14 : గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తుర్కాష్‌పల్లి వద్ద రోడ్డుపై వీర్నపల్లికి చెందిన సయ్యద్ ఇమామ్(55) బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. వీర్నపల్లికి చెందిన ఇమామ్ కూలి చేసుకుంటూ జీవించేవాడు. ఎల్లారెడ్డిపేటలో ఉంటున్న తన కొడుకు వద్దకు ఇమామ్ ద్విచక్ర వాహనంపై మంగళవారం వెళ్లి అదే రోజు తిరిగి వీర్నపల్లికి వెళతున్నాని చెప్పి అక్కడి నుంచి బయలుదేరాడు. మరుసటి రోజు తుర్కాష్‌పల్లి వద్ద ఇమామ్ రోడ్డుపై అనుమానాస్పదంగా మృతిచెంది ఉన్నాడు. రోడ్డుపై ఇమామ్ మృతి చెంది ఉండటంతో పోలీస్‌లు వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడి బంధువులు అక్కడికి చేరుకున్నారు. ముఖానికి తీవ్ర గాయాలై తలపగిలి ఇమామ్ మృతి చెంది ఉన్నాడని, మృతిపై అనుమానాలు ఉన్నాయని వారు ఆరోపించారు.వాహనం కూడా సంఘటన స్థలం వద్ద లేదని మృతుడి కొడుకు భాష పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. పూర్తి స్థాయిలో విచారణ చేసి, తన తండ్రి మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఎస్ఐ రాంమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

16 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జమ్మికుంట రూరల్, ఆగస్టు 14: మండలంలోని గండ్రపల్లిలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 16.25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం పోలీసులు పట్టుకున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన చింతల ప్రసాద్ ఆటోలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్‌లు తనిఖీ చేయగా రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు.

కరీంనగర్ అభివృద్ధికి సహకరించండి

-మంత్రి పొన్నంకు కార్పొరేటర్ల వినతి

కరీంనగర్ టౌన్, ఆగస్టు 14: కరీంనగర్ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయించి నగర అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈమేరకు బుధవారం కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్, కాశెట్టి శ్రీనివాస్, నాయకులు వైద్యుల అంజనీకుమార్, ఆకుల ప్రకాశ్ తదితరులు హుస్నాబాద్‌కు వెళ్ళి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ హయాంలో సీఎం హామీ నిధులు, పట్టణ ప్రగతి నిధులు మంజూరు చేశారని, వాటితో కొన్ని పనులు పూర్తికాగా, మరికొన్ని పనులు అసంపూర్తిగా వదిలి పెట్టారన్నారు. ఆ పనులు పూర్తయ్యేలా నిధులు మంజూరీ చేయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు అంజన్‌కుమార్, బుచ్చిరెడ్డి తెలిపారు.

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి కృషి



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న సరస్వతి శిశుమందిర్ పాలకమండలి సభ్యులు

భగత్‌నగర్, ఆగస్టు 14: శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల పాలక మండలి సభ్యులు కలిసి పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు తన వంతు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం పాలక మండలి సభ్యులు ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పాఠశాల సహకార్యదర్శి కొండా గంగాధర్, సభ్యులు తాటిరాజేశ్వర్‌రావు, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ జిల్లా చైర్మన్‌గా శ్రీధర్

కరీంనగర్ టౌన్, ఆగస్టు 14: ఆర్యవైశ్య మహాసభ అనుబంధ రాజకీయ కమిటీ జిల్లా చైర్మన్‌గా రామిడి శ్రీధర్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం వైశ్యమహాసభ జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. స్థానిక వైశ్యభవన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎలగందుల మునీందర్, వైశ్య సేవా కేంద్రం డైరెక్టర్ కైలాస్ నవీన్, అంజనీ ప్రసాద్, తొడుపునూరి విశ్వనాథం తదితరులు శ్రీధర్‌ను అభినందించారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం

కరీంనగర్ అర్బన్, ఆగస్టు 14: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ళ శారదకు కరీంనగర్‌లో బుధవారం రాత్రి అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్, ఆర్‌డీఓ మహేశ్వర్‌లు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నేరెళ్ల శారద జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవవందనం స్వీకరించనున్నారు. ఆమె పెద్దపల్లికి వెళుతూ మార్గ మధ్యలో కరీంనగర్ ఆర్అండ్‌బీ అతిథిగృహంకు చేరుకున్నారు. ఆమె ఇక్కడే విశ్రాంతి తీసుకుని గురువారం ఉదయం పెద్దపల్లికి బయలుదేరి వెళ్లనున్నారు. నేరెళ్ళశారద మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియామకమై మొదటిసారిగా జిల్లాకు వచ్చిన సందర్భంగా కరీంనగర్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు సన్మానించారు. నేరెళ్ళ శారదను కలిసినవారిలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, నాయకులు చెర్ల పద్మ, కమ్రొద్దీన్ ఉన్నారు.

కేంద్రం రాష్ట్రానికి నిధులు కేటాయించాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 14: రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా కేంద్రం రాష్ట్రానికి నిధులు కేటాయించకపోడం సిగ్గు చేటని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్యల తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. దీనిపై ఎంసీపీఐ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల చంద్రమౌళి, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఊకంటి శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండ రవీంద్రాచారి,కుమారస్వామి ఎంసీపీఐలో చేరారు.

● ఎంసీపీఐ జిల్లా కార్యదర్శిగా చంద్రమౌళి

ఎంసీపీఐ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మామిండ్ల చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులుగా పప్పు సదానందం, సుకాసి నరసయ్య, గణేష్, చింతల తిరుపతి, శనిగరం సారయ్య, మచ్చ స్వామి, పురంశెట్టి కుమార్, సుధాకర్, సంజు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగ విద్యార్థులకు అండగా ఉంటాం

జమ్మికుంట, ఆగస్టు 14: మానసిక దివ్యాంగుల విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలను సందర్శించారు. ప్రణవ్‌బాబు జన్మ దినం సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

హుజూరాబాద్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ వాటర్ ప్యూర్‌ఫైర్ మిషన్‌ను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బొరగాల తిరుమల, ఉపాధ్యాయులు పల్కాల ఈశ్వర్‌రెడ్డి, ఆసియా, రోజా, సారయ్య, స్వామి రావు, ప్రసాద్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

రామడుగు బ్రిడ్జి త్వరలో ప్రారంభిస్తాం

రామడుగు, ఆగస్టు 14: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు వాగుపై నిర్మించిన బ్రిడ్జిని బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనే యులుగౌడ్, మాజీ ఎంపీపీ జవాజి హరీష్, వెలిచాల మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, పంజాల శ్రీనివాస్‌గౌడ్, హనుమంతు, నాగరాజు, బాపురాజు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, తహసీల్దార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

-మేయర్ యాదగిరి సునీల్‌రావు



రీడింగ్‌రూమ్‌ను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, ఆగస్టు 14: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా నగరంలో వాకింగ్‌ట్రాక్స్, ఓపెన్ జిమ్స్, పార్కులు, రీడింగ్‌రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక 42వ డివిజన్ వావిలాలపల్లి పార్కులో రూ.36 లక్షలతో చేపట్టిన రీడింగ్ రూమ్, యోగా సెంటర్, వాకింగ్ ట్రాక్, ఎల్ఈడీ లైట్లను కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్‌రావుతో కలిసి మేయర్ యాదగిరి సునీల్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇప్పటికే నగరంలోని అనేక చోట్ల ఏర్పాటు చేసిన పార్కులు, ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్‌లలో ఉదయం, సాయంత్రం వయసుతో నిమిత్తం లేకుండా పురుషులు, మహిళలు ఎక్సైర్‌సైజ్ చేస్తూ ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వావిలాలపల్లిలో ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఈ రాజ్‌కుమార్, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ చైతన్య, రిటైర్డు ఆర్వో మక్సూద్ మీర్జా, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ ఏసీకి సన్మానం

సుభాష్‌నగర్/కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 14: ఉమ్మడి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమీషనర్‌గా బుధవారం అదనపు బాధ్యతలు చేపట్టిన నాయిని సుప్రియను కార్యాలయంలో టీఎన్‌జీవో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగుల అనిల్‌కుమార్, కార్యదర్శి రాగి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు హర్మీందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ పాము సత్యనారాయణ, ఈఓ ఎండపెల్లి మారుతి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

కరీంనగర్‌టౌన్, ఆగస్టు 14: కరీంనగర్ విద్యానగర్‌లోని ఇండియన్ బ్యాంక్ నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్లో భాగంగా డ్రాయింగ్, వ్యాసరచన, పాటల పోటీలను నిర్వహించారు. ఇందులో నగరంలోని కోరాజాన్సన్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. డి.ఆనందిక, వి. హస్యశ్రీ, ఎ. మణుదీక్ష శ్రీ డ్రాయింగ్‌లో, ఎమ్ దివ్య, ఎన్. రోషిత్, వి. ఎమ్ సంజన, డి.నూతన, జె.అనవ్య, పాటల పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందారు. బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ రాజ్‌కుమార్, ఎస్ వీజేసీ కళాశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డిలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కోరా పాఠశాల డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సారార్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

గణేశ్‌నగర్, ఆగస్టు14: శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ తిరుక్కోవల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెస్సీ బాటనీ విద్యార్థులతో పాటు వృక్ష శాస్త్ర అధ్యాపకులు బుధవారం పెద్దపల్లి జిల్లాలో గల రామగిరి ఖిలాను క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు. 25మంది ఎంఎస్సీ బాటనీ విద్యార్థులతో పాటు వృక్ష శాస్త్ర అధ్యాపకులు తాహేరు హుస్సేన్, పడాల తిరుపతి, బి.తిరుపతి, దేవేందర్ తాజుద్దీన్, స్వరూప పాల్గొన్నారు.

వింధ్యావాలి విద్యార్థుల తిరంగా ర్యాలీ

కరీంనగర్ స్పోర్ట్స్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలోని వింధ్యావాలి ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని పాఠశాల చైర్మెన్ రామవరం లక్ష్మిప్రకాశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశప్రధానిక నరేంద్రమోదీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని అన్నారు.

ప్రజలందరు దేశభక్తిని చాటాలని, స్వాతంత్రం కోసం అసువులుబాసిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్యార్థులు ప్రజలను మెలుకొలిపై లక్ష్యంతో జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటుతూ నినాదాలు చేస్తూ పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మెన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా మెలగాలి



సైక్లింగ్ ర్యాలీని ప్రారంభిస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరందర్‌రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, ఆగస్టు 14: ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా మెలగాలని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ మైదానంలో ఆయన జెండా ఊపి తిరంగా సైకిల్ ర్యాలీని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతం త్ర్యో ద్యమం ఇతర దేశాలకు మార్గదర్శకమని అన్నారు. సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని గడప వచ్చన్నారు. అనంతరం నిర్వహించిన సైకిల్ ర్యాలీలో 200మందికి పైగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ ర్యాలీ కోర్టు చౌరస్తా, ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌మీదుగా తెలంగాణ చౌక్‌వరకు సాగింది. ఈ కార్యక్ర మంలో సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి మధుసూదన్‌రెడ్డి, వేణుగోపాల్, సభ్యులు ఎం.అరవింద్‌బాబు పాల్గొన్నారు.

విగ్రహాల వద్ద పోలీస్ బందోబస్తు

తిమ్మాపూర్, ఆగస్టు14: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో దళిత సంఘ నాయకులు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్‌రావ్ విగ్రహాల ముసుగు తొలగిస్తారని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవా రం బీజేపీ రాష్ట్ర కమిటీ హర్ ఘర్ తిరంగ్‌లో భాగంగా మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసే కార్యక్రమానికి పిలుపు నిచ్చింది. దీంతో విగ్రహాల ముసుగు తొలగించి, శుద్ధి చేస్తారనే సమాచారంతో ఆర్టీసీ కరీంనగర్ 1 డిపో మేనేజర్ విజయ మాధురి ఆధ్వర్యంలో సెక్యూరిటి సిబ్బంది, ఎస్సై చేరాలు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విగ్రహాల ముసుగులను తొలగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

25 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

మానకొండూర్, ఆగస్టు 14: మండలంలోని అన్నారం లో బుధవారం పోలీసులు అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. మండలంలోని పోచంపల్లి నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఏపీ 29 టీబీ 3430 నంబర్ వ్యానులో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరవింద్, వంశీకృష్ణ, శ్రీధర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు.

'దేశ విభజనతో వేదనకు గురైన ప్రజలు'



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ్ చాలక్ నిరంజన చారి

భగత్‌నగర్, ఆగస్టు 14: దేశ విభజనతో ప్రజలు వేదనకు గురయ్యారని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ జిల్లా సంఘ్ చాలక్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ నిరంజన చారి, ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కెప్టెర్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. బుధవారం నగరంలోని ఎల్ఐసి ఏజెంట్ల సంఘ భవనంలోదేశ విభజన గాయాల స్మారక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ విభజన సందర్భంగా ఆనాటి అమానుష పరిస్థితులు, దారుణ హింసకు ఎంతో మంది మరణించారన్నారు. వేదనను ఎదుర్కొన్న వారికి గౌరవ ప్రదమైన నివాళి ఇవ్వాలనే సంకల్పంతోనే ఆగస్టు 14న విభజన సంస్మరణ దినోత్సవం పాటిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు గుగ్గిళ్లపు రమేష్, రాజేంద్రప్రసాద్, బాస సత్యనారాయణరావు, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాడ వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, కళ్లెం వాసుదేవరెడ్డి, పుప్పాలరఘు, కొమురయ్య, విద్యాసాగర్‌రెడ్డి, వాసాల రమేష్, రంగుభాస్కరాచారి, కన్న కృష్ణ, బొంతల కళ్యాణచంద్ర, జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణరెడ్డి, పెద్దపల్లి జితేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



హుజూరాబాద్‌లో బహుమతులు అందజేస్తున్న టౌన్ సీఐ తిరుమల్

హుజూరాబాద్, ఆగస్టు 14: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం డ్రగ్స్ పర్యవసనాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయకు మొదటి బహుమతి, నిహారిక ద్వితీయ బహుమతి, రేష్మ తృతీయ బహుమతి సాధించారు. విద్యార్థులకు టౌన్ సీఐ తిరుమల్ బహుమతులను అందజేశారు.

గన్నేరువరం: మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై, గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగపల్లి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సైబర్ క్రైమ్, గంజాయిపై అవగాహన సదస్సును నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం బహుమతులను అందజేయనున్నట్లు ఎస్ఐ తాండ్ర నరేష్ తెలి పారు. కార్యక్రమాలలో ఎచ్ఎం రామయ్య, ఏఎస్ఐ లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

వీణవంక: వీణవంక మండలంలోని హైస్కూళ్లలోని విద్యార్థులకు డ్రగ్స్ తీసుకోవడం వల్ల తలెత్తే అనార్థాలపై పోలీసులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలి చిన ఎన్ నికిత, జి అభివర్ధన్, హర్షిత, వైష్ణవి, నిరజ్, వినోద్‌కు జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమములో ఎస్ఐ తోట తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: చిన్నముల్కనూర్ మాడల్ స్కూల్ లో, మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు ఎస్సై బండి రాజేశ్ తెలిపారు. తిమ్మపూర్ సీఐ కర్రె స్వామి మా ట్లాడుతూ ప్రతిభ చాటిన విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేస్తామని తెలిపారు.

తిమ్మాపూర్ పీహెచ్‌సీ తనిఖీ

తిమ్మాపూర్, ఆగస్టు 14: తిమ్మాపూర్ పీహెచ్‌సీని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ఓపీతో పాటు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల వైద్యాధికారులు ప్రణవ్, రాంమోహన్ పాల్గొన్నారు.

నలుగురు వైద్యుల కేటాయింపు

హుజూరాబాద్, ఆగస్టు 14: హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి నలుగురు వైద్యు లను కేటాయిస్తూ బుధవారం కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. 15రోజుల క్రితం సాధారణ బదిలీలో భాగంగా హుజూరాబాద్ ఆస్పత్రి నుంచి ఏడుగురు వైద్యులను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. వారి స్థానాల్లో ముగ్గురు వైద్యులను నియమించారు. మరో నలుగురు వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లారు. స్పందించిన కలెక్టర్ బదిలీపై వెళ్లిన జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, గైనకాల జిస్టు డాక్టర్ ప్రల్లవి, ఆర్థో డాక్టర్ శ్రీనివాస్, చర్మవైద్యుడు రాం మూర్తిలను డిప్యూటేషన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరు వైద్యులు విధుల్లో చేరారు. మరో ఇద్దరు రెండు రోజుల్లో చేరనున్నారు.

ఉపాధ్యాయుల నిరసన

ఇల్లందకుంట, ఆగస్టు 14: టేకుర్తి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బుధ వారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో బదిలీలు చేపట్టాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్వర్‌పాషా, రవి, తిరుపతిరెడ్డి, సూర్యభగవాన్, భాగ్యలక్ష్మి, సంధ్యారాణి, తిరుపతి, భవానీ, అజీమ్, అమీన్, శంషొద్దీన్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వివాహిత ఆందోళన

శంకరపట్నం, ఆగస్టు 14: మండలంలోని మొలంగూర్ గ్రామంలో ఓ వివాహిత తనను పెళ్లి చేసుకొని కొంతకాలం తర్వాత కాపురానికి తీసుకెళ్లడం లేదని రెండో భర్త ఇంటి ఎదుట బుధవారం ఆందోళనకు దిగింది. బాధిత యువతి సౌమ్యశ్రీ కథనం ప్రకారం సౌమ్యశ్రీకి 2018లో చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు జన్మించారు. కొంత కాలం తర్వాత భార్య భర్తల మధ్య మనస్పర్థలు రావడంతో సౌమ్యశ్రీ తన సొంత ఊరైనా శంకరపట్నం మండలంలోని మొలంగూర్‌కు వచ్చి తల్లిదండ్రులతో ఉంటున్నది. కొన్ని రోజుల తర్వాత అదే గ్రామానికి చెందిన కల్లూరి భూపేష్ ఆమెను ఇష్టపడుతున్నానని చెప్పి హైదరాబాద్‌లోని ఓ ఆలయంలో వివాహం చేసుకున్నాడు. కొంత కాలం హైదరాబాద్‌లోనే కాపురం చేశాడు. అనంతరం ఆమెను వదిలి భూపేష్ మొలంగూర్‌కు వచ్చాడు. తనను, పిల్లలను పట్టించు కోవడం లేదని భూపేష్ ఇంటి ఎదుట సదరు మహిళ బైఠాయించి న్యాయం చేయాలని వేడుకుంది. సమాచారం తెలుసుకున్న కేశవపట్నం పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఎస్ఐ కొత్తపల్లి రవి పోలీస్‌స్టేషన్లో వారికి కౌన్సె లింగ్ నిర్వహించారు. కలిసి ఉంటామని కల్లూరి భూపేష్ సౌమ్యశ్రీని తన వెంట ఇంటికి తీసుకెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు.

టోల్ ప్లాజా సిబ్బందితో ఘర్షణ

తిమ్మాపూర్, ఆగస్టు14: మండలంలోని రేణికుంట సమీపంలో రాజీవ్ రహదారిపై గల హెచ్‌కేఆర్ టోల్ ప్లాజా వద్ద బుధవారం సాయంత్రం టోల్ ప్లాజా సిబ్బంది, కారులో ఉన్న వ్యక్తుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కారులో ఉన్న వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం సిద్దిపేట నుంచి గంధం మనోజ్, వెంకటేశం, ప్రశాంత్, కనకరాజు, కరుణకర్ అనే ఐదుగురు కరీంనగర్‌కు కారులో వస్తున్నారు. ఈక్రమంలో రేణికుంట టోల్ గేట్ వద్ద సెన్సర్ పని చేయకపోవడంతో కారులో ఉన్న వ్యక్తులు సిబ్బందితో గొడవకు దిగారు. అనంతరం టోల్ సిబ్బంది తమపై దాడి చేసి గాయపరిచారని, ఎల్ఎండీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టోల్ గేట్ మేనేజర్ మధును వివరణ కోరగా కారులో ఉన్న కొందరు వ్యక్తులు మద్యం మత్తులో ఉండి విధుల్లో ఉన్న ఎలుక అనిల్ అనే వ్యక్తిపై దాడి చేయడంతో గాయాలయ్యాయని చెప్పారు.ఈ క్రమంలో అడ్డుకోబోయిన మరో ఇద్దరు సిబ్బందిపై కూడా దాడికి పాల్పడినట్లు తెలిపారు. పోలీసులకు సమా చారం ఇవ్వడంతో కారులో ఉన్న వారు ఆటోలో పారిపోయారని టోల్ నిర్వాహకులు తెలిపారు. తమ సిబ్బందిపై దాడికి పాల్పడ్డ వ్యక్తులపై పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పరస్పర ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చేరాలు తెలిపారు.

నేడు 'మదర్ ఇండియా' చిత్ర ప్రదర్శన

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం 6 గంటలకు కరీంనగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో 'మదర్ ఇండియా' చిత్రాన్ని ప్రదర్శిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు పొన్నం రవిచంద్ర, లక్ష్మీగౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రేక్షకులు హాజరై వీక్షించాలని కోరారు.

'ఎందుకిలా?' పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్ ఆగష్టు 14: నగరంలోని ప్రగతినగర్‌లో బుధవారం భవానీ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన గంప ఉమాపతి రాసిన 'ఎందుకిలా?' పుస్తకాన్ని బహుభాషావేత్త, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కవిత్వంలో అంశం ఏదైనా అభివ్యక్తిలో కొత్తదనం ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రచయిత, విమర్శకుడు దాస్యం సేనాధిపతి పాల్గొన్నారు.

గ్రంథాలయ దినోత్సవం

కరీంనగర్ రూరల్, ఆగస్టు14: కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.టి. మాలతి ఆధ్వర్యంలో లైబ్రరియన్ లలిత ఆధ్వర్యంలో గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రరీ సైన్స్‌లో ఉపాధి అవకాశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వరంగల్ కాకతీయ విశ్వ విద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఎం అంజయ్య హాజరై విద్యార్థినిలకు దిశా నిర్దేశం చేశారు. ఉపాధి అవకాశాలను గురించి అవగాహన కల్పించారు. 20024-25 విద్యాసంవత్సరానికి విద్యార్థులకు కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.జి సమత, ఎస్ పద్మజ, లైబ్రరియన్ డా.ఆర్ లలిత, పి శంకరయ్య అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కరీంనగర్ క్రైం, ఆగష్టు14: డ్రగ్స్ నిర్మూలన కోసం తీసుకోవాల్సిన చర్యలు అనే అంశంపై కొత్తపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి, మల్కాపూర్, చింతకుంట, ఎలగందుల, బావుపేట, నాగుల మల్యాల గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను నిర్వహించారు. ఒక్కో పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులకు అందజేస్తామని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

భగత్‌నగర్, ఆగస్టు 14: జాతీయ జెండాలను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశ ఐక్యత చాటాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. బుధవారం నగరంలోని విద్యా నగర్ 39వ డివిజన్‌లో ఇంటింటికీ జాతీయజెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుండారపు సంపత్, బీజేపీ నాయకర్తలు న్యాత ప్రవీణ్, ఉదారం విద్యాసాగర్, అరుణ్, శివమణి, చైతన్య శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

●ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్‌రెడ్డి అన్నారు. బుధ వారం రేకుర్తిలోని 18వ డివిజన్ 40వ బూత్‌లో హర్ ఘర్‌తిరంగా కార్యక్రమంలో భాగంగా తన ఇంటిపై జాతీయ జెండానుఎగుర వేసి వందనం చేశారు.

కాగడాల ప్రదర్శన

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 14: విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో అఖిల భారత సంకల్ప దివస్ సందర్భంగా బుధవారం కాగడాల ర్యాలీని నిర్వహించారు. టవర్‌సర్కిల్ వద్ద ర్యాలీ ప్రారంభమై బస్టాండ్ చేరుకుంది. ఈ సందర్భంగా అఖండ భారత నిర్మాణమే భజరంగదళ్ లక్ష్యమని నాయకులు స్పష్టంచేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు ఎనుగుర్తి రమేశ్, ప్రధాన వక్త, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు గాజుల రవీందర్, భజరంగదళ్ విభాగ కన్వీనర్ తోట ప్రదీప్, జిల్లా సహ కార్యదర్శి తోట రాజేందర్, జిల్లా కోకన్వీనర్ కన్నం శంకర్, నగర కన్వీనర్ ఆంజనేయులు, వంశి, శివ, గౌతం, సంతోష్ శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

● సంక్షిప్త సమాచారం..

● హుజూరాబాద్: బీజేపీ పట్టణాధ్యక్షుడు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి జాతీయ జెండాలను నాయకులు అందజేశారు.

● సైదాపూర్: సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ టీమ్ సభ్యులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

● హుజూరాబాద్‌రూరల్: సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కామెడింగ్ ఆఫీసర్ డానియల్ లెటిజమ్ అధ్యక్షతన కళాశాల ఎన్‌సీసీ అధికారి కల్లెం రవీంద్రబాబు పర్యవేక్షణలో అగ్నిమాపక శాఖాధి కారులు మాక్ డ్రిల్ నిర్వహించారు

● జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ బి రమేశ్ బాధ్యతలు స్వీకరించారు.

● వీణవంక: మామిడాలపల్లి, చల్లూరు, ఇప్పలపల్లి, లస్మక్కపల్లి, నర్సింగాపూర్, కిష్టంపేట, కనపర్తి, బేతిగల్ గ్రామాల్లో అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు

- మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.

● చొప్పదండి: ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

- బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం చొప్పదండి పట్టణ బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు పడకంటి కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్‌పై నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు సీఐ ప్రకాశ్‌గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు.

● గంగాధార: విద్యార్థులు ఒత్తిడిని జయిస్తేనే పరీక్షల్లో విజయం సాధిస్తారని జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు వ్యక్తిత్వవికాసం, ఒత్తిడి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

● తిమ్మాపూర్: ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లో ఖాళీగా ఉన్న బోధనా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- ఎల్ఎండీ కాలనీలో గల స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నడుస్తున్న మానసిక దివ్యాంగుల పాఠశాలలో సుమారు వంద మంది విద్యార్థులకు బస్‌పాస్‌లను టీజీఎస్ ఆర్టీసి కో ఆర్డినేటర్ పి సుజాత, ప్రిన్సిపాల్ ఎన్ సతీష్, ఏవో బాలరాజు అందజేశారు.

● మానకొండూర్: మానకొండూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పీకర్, సౌండ్ బాక్స్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు బుధవారంఅందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు తాల్లపల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, పిండి సందీప్, కుమార్, కొమురయ్య, రవి పాల్గొన్నారు.

● శంకరపట్నం, ఆముదాలపల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్వీ వేణుగోపాలచారి ఆధ్వర్యంలో నిర్వహించారు.